# ఫలించిన జోస్యాలు కొన్ని

## 2021-22, 2022-23 శుభతిథి పంచాంగంలో ప్రచురితం

- విదేశాలలో ఉన్న భారతీయులకు ముఖ్యంగా విద్యార్థినీవిద్యార్థులకు చెప్పుకోదగిన గడ్డుకాలం.
- భారత క్రికెట్ జట్టు మీద ఆశలు పెంచుకోకండి. గుండెధైర్యంతో టీ.వి. ముందు కూర్చోండి.
- కె.ఎల్. రాహుల్ జాతకంలో గ్రహగతులు ప్రతికూలంగా ఉన్నాయి.
- ఫోన్‌లో మాట్లాడుకునే రహస్యాలు బట్టబయలు. ప్రముఖ వ్యక్తులు, ప్రముఖ క్రీడాకారులు, జనాదరణ కలిగిన వ్యక్తుల యొక్క ఆంతర్యాలు, అభిప్రాయాలు తెలుస్తాయి.
- ఇస్రో మువ్వన్నెల విజయాలు దేశఖ్యాతిని ఇనుమడింప జేస్తాయి.
- క్రికెట్ మహిళా జట్టు ఆటతీరు బాగుంటుంది (భారత్).
- విరాట్ కోహ్లీ జాతకం బాగాలేదని గత సంవత్సరం చెప్పిన జోస్యంలో మార్పులేదు.
- తల్లిదండ్రులను కొట్టే పిల్లలు ఎక్కువవుతారు (కలి మాయ).
- ప్లాస్టిక్ కొంప ముంచుతుంది. ప్లాస్టిక్ వాడకంపై కఠినమైన చట్టాలు వస్తాయి.
- భారతదేశపు నిరుద్యోగ యువతకు అమెరికా నిర్ణయాలు ఊరట కలిగిస్తాయి. మనకు మంచి అవకాశాలు, ఉద్యోగాలు వస్తాయి.
- గ్యాస్ బండలు మరింత గుదిబండలు అవుతాయి. గంటగంటకీ గ్యాస్ ధర పెరుగుతుంది. గ్యాస్‌బండ మరింత బరువు, ధర రూ॥1200/- దరిదాపులకు.
- రవాణా చార్జీలు సామాన్యుడి నడ్డి విరుస్తాయి.
- విద్యుత్, రవాణా చార్జీలు మోత మోగుతాయి.
- శ్రీలంకలో ఆకలి కేకలు. శ్రీలంకకు గడ్డుకాలం - మరింత భ్రష్టత్వం సమీప భవిష్యత్తులో.
- నూనెల ధరలు ఆకాశం దాటి నక్షత్రాలలోకి వెళ్తాయి.
- పప్పుల ధర నిప్పులు అవుతాయి.
- మిలటరీ మరియు పోలీస్ వ్యవస్థలు భారతదేశంలో తమ నైపుణ్యాన్ని, ప్రతిష్ఠను పెంచుకుంటాయి.
- ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ ఎన్నికలలో బి.జే.పి. విజయం.
- ఉత్తరప్రదేశ్‌లో బి.జే.పి.దే అధికారం, యోగి ఆదిత్యనాథ్ జాతకంలో రాజయోగం కొనసాగుతుంది.
- బంగారం ధర పెరుగుతుంది.

## హరిచందనం

సుగంధద్రవ్యాలతో, దేవతా వృక్షాల వేర్లతో, తొమ్మిది రకాల ఔషధ మొక్కల మూలికలతో విష్ణుమారేడు, గంధం చెక్క పొడితో, దేవదారు గంధంతో విధివిధానంగా చేయబడినదే హరిచందనం. ఈ హరిచందనాన్ని అన్నిరకాల పూజలలో ఉపయోగించుకోవచ్చు. ఈ హరిచందనంతో మీకు ఇష్టమైన దేవత, దేవుడికి అభిషేకం చేయవచ్చు. దీక్షా కార్యక్రమాలలో ఉపయోగించవచ్చు. స్త్రీలు, పురుషులు నిత్యం ధరించదగినది. అన్నిరకాల దుష్టశక్తుల నుండి ఈ హరిచందనం కాపాడుతుంది.

## వీరఖడ్గము

దీనిని స్త్రీ,పురుషులు ఇద్దరూ ధరించవచ్చు. నరదృష్టి, బంధుఘోష, గాలి, ధూళి, మంత్రప్రయోగాలు, రాకుండా అడ్డుపడుతుంది. ఉద్యోగప్రాప్తి, ప్రమోషన్స్ కలిసివస్తాయి. అప్పుల బాధనుండి బయటపడతారు. ఈ రుద్రఖడ్గాన్ని రుద్రపాశుపతంతో సంప్రాతాజ్యం చేస్తారు. దీనిని ధరించడం వల్ల మీరు అనుకున్న కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేయగలుగుతారు. నష్టపోయినటువంటి ఆస్తులను తిరిగి కొనుగోలు చేయగలుగుతారు. దీర్ఘకాలికంగా పరిష్కారం కాని సమస్యలు పరిష్కారమవుతాయి. ఇది ధరించడం సర్వదా శుభప్రదం.

## కౌముది

ఇది మహావిష్ణువు చేతిలో ఉన్న గద మాదిరి ఉంటుంది. వైష్ణవాగమ పద్ధతిలో సుదర్శన హోమం చేసి, సంప్రాతాజ్యం చేసి, ఈ కౌముదిని తయారు చేస్తారు. దీనిని మెడలో ధరించడం వల్ల వైవాహిక దోషాలు నశించి, వివాహం జరుగుతుంది. వైవాహిక సంబంధమైన విషయాలు సానుకూలపడతాయి. దగ్గరగా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న సంబంధాల విషయంలో “కౌముది”ని ధరించడం వల్ల అలాంటి దోషాలు పోయి, వివాహం జరుగుతుంది. వైవాహిక జీవితంలో ఉన్నటువంటి ఇబ్బందులు నశించిపోతాయి. అన్యోన్య దాంపత్యం ఏర్పడుతుంది. మొత్తం మీద దీనిని ధరించడం వల్ల వైవాహిక విద్యాసంబంధిత, ఉద్యోగ సంబంధిత విషయాలు అద్భుతంగా సానుకూలపడతాయి. వంశం అభివృద్ధి, సంతానప్రాప్తి కలుగుతుంది. కోర్టుతీర్పులు మీకు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్య, ఆర్థికస్థితిగతులు మొదలైనవన్నీ లాభిస్తాయి.

## రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం/రూపు

ఎనిమిది దిక్కుల నుండి వచ్చే నరఘోషను నివారించి, ఆర్థిక, ఉద్యోగ, ఆరోగ్య విషయాలలో మేలు కలుగజేస్తుంది. అన్యోన్య దాంపత్యంతో కూడిన సుఖసంతోషాలను ఈ కంకణం ద్వారా సంప్రాప్తమవుతాయి. సమస్తమైనటువంటి సవ్య, అపసవ్య కాలసర్పదోషములు అనువంశిక సర్పదోషము, మొత్తం 12 రకాల కాలసర్పదోషాల నుండి విముక్తి కావటం జరుగుతుంది. విద్యా విదేశీసంబంధమైన వ్యవహారాలలో, వైద్యవిద్య, సాంకేతిక విద్యలో మీకు ఎదురయ్యే ఆటంకాలను తొలిగించి విజయవంతమైన బాటలో నడిపిస్తుంది. ఇది ధరించిన ప్రతి ఒక్కరిని ఇది మహాకవచం లాగా కాపాడుతుంది.



## కొంగు బంగారం

**శ్రీ కురవి వీరభద్రస్వామి** భక్తులపట్ల అనుగ్రహం కలిగిన స్వామి అనేకరకాల సమస్యలు, బాధలు ఉన్న వాళ్ళు శ్రీ వీరభద్రస్వామిని దర్శించి ఆలయ ప్రాంగణంలో ఒకరోజు నిద్రచేయాలి. ఇందువల్ల మీ జీవితం మంచిగా మారి, మీ కోరికలు సిద్ధిస్తాయి. ఇందులో రెండో అభిప్రాయానికి తావులేదు. 11 రోజుల పాటు, మెడలో పంచముఖి రుద్రాక్షను ధరించాలి. ఎరుపు వస్త్రాలను ధరించాలి. శ్రీ వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవారి అష్టోత్తర శతనామావళి పఠించాలి. కట్టె పొంగలి (ఆవు నెయ్యితో) చేసినది నివేదనగా పెట్టడం చేయాలి. కఠినమైన సాంప్రదాయాలు పాటించాలి. అష్టమూలికా తైలంతో దీపారాధన, గుగ్గిలం, సాంబ్రాణితో పొగవేయుట, నేలమీదనే పడుకోవాలి. చన్నీళ్ళస్నానం, ఒక్కపూటే భోజనం చేయాలి. ఎరుపు వత్తులతో దీపారాధన చేయాలి. బ్రహ్మచర్యం పాటించాలి. అంటు, ముట్టు, మైలలకు దూరంగా ఉండాలి. సిద్ధగంధంతో పూజించాలి, ధరించాలి. కురవి మహబూబాబాద్‌కు 7 కిలోమీటర్ల దూరంలో ఉంది.

॥ దీక్ష తీసుకుని తరించండి ॥

జై వీరభద్ర – జై జై వీరభద్ర

**ఈ పంచాంగాన్ని శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారి దివ్యపాదారవిందములకు మరియు నాన్న గారికి సమర్పించుచున్నాను.**

**అత్యంత మహిమాన్వితుడైన కురవి వీరభద్రస్వామి వారిని దర్శించండి, ఒకరోజు నిద్ర చేయండి. అన్ని రకాల కష్టాలు, దరిద్రాలు, దుష్టశక్తులు దూరమైపోతాయి. అన్ని సమస్యలు తీరుతాయి. సంతానప్రాప్తి కలుగుతుంది. దీక్ష తీసుకుని తరించండి.**



మీ రూపం మా కళ్ళెదుట ఉంది.
మీ మాటలు మాకు వినిపిస్తూనే ఉన్నాయి.
మీ చెరగని చిరునవ్వుతో మా మనసులో
చిరస్థాయిగా నిలిచిన మీ జ్ఞాపకాలతో.......

ఇట్లు
యమ్.ఎన్.యమ్ ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ రీసెర్చ్ & డెవలప్‌మెంట్
సొసైటీ సభ్యులు, శిష్యులు మరియు ములుగు వారి అభిమానులు